

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 19 జనవరి 2026 పేజీలు 8

## నల్లగొండ కార్పొరేషన్ పీఠమెక్కనున్న

# తొలి మేయర్ మహిళనే

## 18 మున్సిపాలిటీలకు రిజర్వేషన్లు ఖరారు



**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** తెలంగాణ సర్కార్ ఎట్టకేలకు మున్సిపల్ ఎన్నికలకు రిజర్వేషన్లను ప్రకటించిన విషయం తెలిసిందే. నల్లగొండ కార్పొరేషన్ తో పాటు ఉమ్మడి జిల్లాలోని 18 మున్సిపాలిటీల చైర్మన్, చైర్ పర్సన్ లు, వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఉమ్మడి జిల్లాలో 2019 లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నల్లగొండ సహా 19 మున్సిపాలిటీలు ఉండగా 2026 సంవత్సరంలో నిర్వహించే ఎన్నికల్లో భాగంగా నల్లగొండను నగరపాలక సంస్థగా మార్చారు. మిగిలిన 18 మున్సిపాలిటీ లకు రిజర్వేషన్లు సైతం కేటాయించారు. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ కూడా విడుదల కానుంది. అధికారులు ఇప్పటికే పోలింగ్‌స్టేషన్లు, ఫోటోలతో కూడిన ఓటర్ల జాబితాలను, పోలింగ్ సిబ్బందిని ఎంపిక చేశారు. షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రక్రియను ప్రారంభించేందుకు అన్ని మున్సిపాలిటీల్లో ఏర్పాట్లు చేసేందుకు జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉంది. నల్గొండ మున్సిపాలిటీ నగరపాలక సంస్థ కావడంతో జనరల్ మహిళకు మేయర్ స్థానం దక్కింది. 48 డివిజన్లో కార్పొరేటర్ ల రిజర్వేషన్లు సైతం ప్రకటించి విషయం తెలిసిందే. అదేవిధంగా మిర్యాలగూడ మున్సి పాలిటీలో 48 వార్డులు ఉండగా చైర్మన్ రిజర్వేషన్ జనరల్ మహిళకు దక్కింది. హాలియా 12 వార్డులు, చైర్మన్ జనరల్ స్థానం, నందికొండ మున్సిపాలిటీలో 12 స్థానాలు 12 స్థానాలు చైర్ పర్సన్ బీసీ మహిళకు, దేవరకొండ మున్సిపాలిటీలో 26లు ఉండగా చైర్పర్సన్ బీసీ మహిళకు, చండూరు మున్సిపాలిటీలో 10 వార్డులు చైర్మన్ కాగా చిట్యాల మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను జనరల్ మహిళకు కేటాయించారు. నగరకల్ మున్సి పాలిటీ 20 వార్డులకు గాను చైర్మన్ స్థానం జనరల్, సూర్యాపేట మున్సిపాలిటీలో 48 వార్డులకు గాను చైర్మన్ జనరల్ కు కేటాయించారు. కోదాడ మున్సిపాలిటీలో 35 వార్డులకు గాను చైర్మన్ లకు, హుజూర్ నగర్ మున్సిపాలిటీ 25 వార్డులకు చైర్మన్ బీసీ జనరల్ కు, తిరుమలగిరి మున్సిపాలిటీ 15 వార్డులకు చైర్మన్ స్థానాన్ని జనరల్ కు కాగా నేరేడుచర్ల మున్సిపాలిటీలో 15 వార్డులు చైర్మన్ స్థానం జనరల్ కేటాయించారు. భువన గిరి మున్సిపాలిటీలో 35 వార్డులు ఉండగా చైర్మన్ జనరల్ మహిళకు, ఆలేరు మున్సిపా లిటీలో 12 వార్డులకు గాను చైర్మన్ బీసీ మహిళకు, మోత్కూర్ మున్సిపాలిటీలో 12 వార్డులకు చైర్మన్ స్థానాన్ని ఎస్సీ మహిళకు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ 12 వార్డులకు చైర్మన్ స్థానాన్ని జనరల్ మహిళకు, భూదాన్ పోచంపల్లి భూదాన్ పోచంపల్లి మునిస్పాలిటీలో 13 వార్డులకు గాను చైర్మన్ స్థానం జనరల్ కు, చౌటుప్పల్ మున్సిపాలిటీ లో 20 వార్డులకు గాను చైర్మన్ స్థానాన్ని జనరల్ మహిళకు కేటాయించారు. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తవడంతో కొంతమంది ఆశావాహులకు నిరాశ ఎదురైయింది. రిజర్వేషన్లు అనుకూలంగా అవుతాయని అనుకున్న ఎక్కువ స్థానాలు మహిళలకు దక్కాయి. ఈ ఎన్నికల్లో ఎలాగైనా బరిలో నిలవాలి అనుకున్న ఆశావాహులు తమ సతులను రంగంలోకి దింపే అందుకు ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. సదర్ నేతలు ఓటర్ల జాబితాలోని తప్పులను పక్కగా ఓట్లు పడేవి ఎన్ని...? పడనివి ఎన్ని...? ఇంకా ఎంతమంది కావాలన్న లెక్కలు వేసుకుంటున్నారు. నల్గొండ నగరపాలక సంస్థ కావడంతో కొంతమంది అభ్యర్థులు అప్పుడే ప్రచారాలు సైతం చేస్తున్నట్లు సమాచారం. తాజా మాజీలు కొందరు తాము చేసిన అభివృద్ధి పనులను చూపిస్తూ తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెబుతూ ఓటు వేయాలని ప్రచారాలు చేస్తున్నారు. కాగా కొత్తగా బరిలో దిగుతున్న మరి కొంతమంది ఆశావాహులు ఈసారికైనా తమకు అవకాశం కల్పించా లని ప్రచారం చేసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 18 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిఫ్టుగా ఇస్తామని మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు ఇప్పటికే ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఏదేమైనాప్పటికీ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈసారి ఎలాగైనా అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకొని తీరుతామని నాయకులు పేర్కొంటున్నారు. త్వరలోనే ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది అప్పటివరకు వేచి చూడాల్సిందే..!



# గెలుపు గుర్రాలకే టికెట్లు

### సీనియారిటీ కోటా లేనట్లే
### మారుతున్న పార్టీల తీరు
### బలం ఉంటేనే ఛాన్స్

**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** పాత.. కొత్త.. మనోళ్లు.. పక్కోళ్ళు.. ఎవరైనా ఒకటే గెలిచేటట్లు ఉంటే చాలుటిక్కెట్ ఇచ్చుడే..రానున్న మున్సిపల్ ఎన్నికల్లో దాదాపు అన్ని పార్టీలు ఈ దిశగా తమ తీరును మార్చుకుంటున్నాయి. పార్టీలో సీనియర్లు ఉంటే ఇతర పదవులు ఇచ్చిన సరే కానీ అంతగా విజయ అవకాశాలు లేకుంటే పార్టీ టికెట్ ఇచ్చి రిస్క్ చేయలేని స్థితికి చేరుకున్నాయి. దీంతో మున్సిపాలిటీల్లో బలం ఉంటే చాలు ఎన్నికల్లో ఛాన్స్ వెతుక్కుంటూ రానుంది.

**ఖరారైన రిజర్వేషన్లు..**

సర్పంచ్ ఎన్నికల అనంతరం పరిషత్ ను పక్కనపెట్టి మున్సిపల్ ఎన్నికల వైపు ప్రభుత్వం దృష్టి సారించింది. ఆ దిశగా అన్ని పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఈనెల 17న రిజర్వేషన్ సైతం ఖరారు చేశారు. ఈనేపథ్యంలో మునిసిపాలిటీల్లో ఎన్నికల సందడి మొదలైంది. ఎన్నికలు ఇప్పుడు.. అప్పుడు అంటూ ఊహాగానాలు పెరిగిపోతున్నాయి. ఇప్పటికే కొంతమంది ఆయా పార్టీల పెద్దల చుట్టూ



తిరుగుతూ.. మరి కొంతమంది ఆశావాహులు ఏఖంగా వార్డుల్లో ప్రచారం మొదలు పెట్టారు.

**సీనియారిటీ కోట కష్టమే..**

తాము కష్టకాలంలో పార్టీని పట్టుకొని ఉన్నామని తమ సీనియార్టీని గుర్తించి పార్టీ టికెట్లు ఇవ్వాలని కొంత మంది నాయకులు ఆయా పార్టీ నేతలతో వాదిస్తున్నారు. కానీ మున్సిపల్ ఎన్నికల్లో గెలు పే లక్ష్యంగా భావిస్తున్న పార్టీలు ఈసారి సీనియార్టీ కోటపై అంతగా ఆసక్తి చూపడం లేదు. (మిగతా వార్త 2వ పేజీలో)

# యాదాద్రీశుని ఆలయంలో వైభవంగా నిత్యారాధనలు





### వారాంతం కావడంతో గుట్టలో భక్తుల రద్దీ..

**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** పంచనారసింహులు కొలువై ఉన్న యాదాద్రి పుణ్యక్షేత్రంలో ఆదివారం భక్తజనుల ఆరాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. వరుససెలవులు ఆదివారం సెలవురోజు కావడంతోయాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం నుంచే తమ కుటుంబ సభ్యులతో క్యూలైన్ల లో బారులు తీరిన భక్తులు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ మాడవీధులు,కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం, వాహనాల పార్కింగ్, ఘాట్ రోడ్డు పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ధర్మ దర్శనం రెండున్నర గంటల సమయం,ప్రత్యేక ప్రవేశ దర్శనం. గంటన్నర సమయం పడుతోంది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి, హరులను దర్శించుకున్నారు. భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన 48,86,826/- ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు.

# ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** దొడ్డిపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన లేబర్ కోళ్ల రద్దు చేయాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా నడపాలని విద్యుత్ సూరన్న బిల్లు విత్తన బిల్లులు ఉపసంహరించుకోవాలని ఆ సరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. జి రాంజీ బిల్లును ఉపసంహరించుకోవాలని, కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఈనెల 18 నుండి 19 వరకు జరిగే జీపు జాతా ఆదివారం గరిడేపల్లి మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా ఏర్పా టుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ సర్కార్ పాలనలో ప్రజా వ్యతిరేక రైతు కార్మిక వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ సమస్యల్ని పరిష్కరించాల్సింది పోయి కొత్త సమస్యలను తీసుకువస్తున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో విబిజి రామ్జి అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. పాత చట్టాన్ని మహాత్మా గాంధీ పేరును తొలగించడమే ప్రధాన ఉద్దేశంతో పలకడానికి వీలు లేనటువంటి హిందీ ఇంగ్లీష్ పదాలతో కూడిన వికాసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు .ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం కొరకు ఈ పథకంలో 100 రోజుల పనిని 125 రోజులకు పెంచుతున్నామని ప్రజలను నమ్మించడం కోసం 125 రోజులకు పెంచారని చెప్పారు. రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు 200 రోజుల పని దినాలు కల్పించాలని చాలా సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నారని అన్నారు. 125 రోజుల పని నోటిఫైడ్ ఏరియాలకు మాత్రమే వర్తిస్తుందని బిలులో పేర్కొందన్నారు.కేంద్ర ప్రభుత్వము గతచట్టంలో 90శాతం నిధులు ఇవ్వాల్సి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10% మాత్రమే ఖర్చు చేసేది అన్నారు. కానీ



ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేయడం కొరకు రాష్ట్రాలు 40 శాతం వాటా చెల్లించాలని ఈ చట్టంలో పొందుపరిచారని విమర్శించారు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఇవ్వకపోవడం వల్ల ఉపాధి హామీ పనులు ఆగిపోతాయన్నారు .ఈ విధంగా ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం అవుతుందని చెప్పారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. . రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిన నరేంద్ర మోడీ సర్కార్ కు వ్యతిరేకంగా రైతులు పెద్ద ఎత్తున సంవత్సర కాలంగా పోరాటం చేసి అనేకమంది అమరులై నరేంద్ర మోడీ మెడలు వంచి రెండు చేతుల క్షమాపణ చెప్పించిన ఘనత రైతు పోరాటందని అన్నారు.వెంటనే తప్పుడు చట్టాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాదివెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు షేక్ యాకూబ్, సిఐటియు నాయకులు మల్లయ్య, వెంకన్న, రాములు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు గుర్రాలకే టికెట్లు

(మొదటిపేజీ తరువాయి)

సీనియర్ అయినా.. జూనియర్ అయినా పక్క పార్టీల వాళ్ళయినా గెలిచే అవకాశాలుంటేనే టికెట్ ఇవ్వాలని బలంగా నిర్ణయించుకున్నాయి. ఇటీవల జరిగిన సమావేశాలలో కాంగ్రెస్ సీనియర్ నేత ఇదే అం శాన్ని స్పష్టం చేశారు. గెలిచే అవకాశాలున్న వాళ్ళకే టికెట్ ఇస్తామని ఇతర పార్టీలో ఉండి కాంగ్రెస్ నుంచి పోటీకి ఆసక్తి చూపితే వారికి కూడా ఛాన్స్ ఉంటుం దన్నారు. రాష్ట్రమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే లు ఉత్తమ్ పద్మావతి, మందుల సామెల్, ఏ ఐ సి సి సబ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు ఇదే అభిప్రాయాన్ని వెల్లడించినట్లు సమాచారం. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఇదే తీరున గెలుపు గుర్రాలకే ఛాన్స్ ఇస్తామని వెల్లడించారు. దీంతో సీనియారిటీ కోట కాకుండా గెలుపు అవకాశాలు మెరుగుపరుచుకుంటేనే మేలని ఆశావాహులు ఉసూర్మంటున్నారు.బలం పెంచుకుంటేనే మేలు.. మున్సిపల్ వార్డుల్లో బలం ఉంటేనే పార్టీ టికెట్ వచ్చే అవకాశం ఉండడంతో ఆశావాహులు ఆ దిశగా పావులు కదూపుతున్నారు. ఆయా మున్సిపాలిటీల్లోని వార్డుల్లో ఉన్న పెద్దలు.. కాలనీ కమిటీలను కలిసి తమను ఆశీర్వదించాలని కోరుతున్నారు. మాజీ కౌన్సిలర్లు అయితే తాము గతంలో చేసిన పనులను గుర్తు చేస్తున్నారు.

## పేదల పెన్నిధి ఎన్టీఆర్



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** పేదల పెన్నిధిగా ఎన్టీఆర్ చిరస్మరణీయంగా నిలిచారని టీడీపీ పుర కమిటీ అధ్యక్షుడు సుంకరి జంగయ్య గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని తెదేపా కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జంగయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమ అంటే ఏంటో చూపిన ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు చరిత్రలో నిలిచి పోయారన్నారు. రాజకీయాల్లో చరిత్రాత్మక నిర్ణయాలతో తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. కార్యక్రమంలో తెదేపా మండల కమిటీ ఉపాధ్యక్షుడు నల్ల పర్వతాలు యాదవ్, మారగొని అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేష్ గౌడ్, గుమ్మడి అంజిరెడ్డి, తడక కోటేశ్వర్, పోలోజు గోవిందా చారి, గోసుకొండ వెంకటేష్, సురేందర్ రెడ్డి, రమేష్ గౌడ్, రామకృష్ణ, పాపిరెడ్డి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హాలియా, మేజర్ న్యూస్:



హాలియాలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఆదివారం2000-03 విద్యా సంవత్సరానికి చెందిన డిగ్రీ బిఎస్సి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 22 సంవత్సరాల తర్వాత మళ్లీ విద్యార్థులు కలసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని అలనాటి తీపి జ్ఞాపకాలను, కళాశాల మధురస్మృతులను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబోధన చేసిన అధ్యాపకులను పిలిచి పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలని సంకల్పంతోనే ఇక్కడ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు వివిధ ప్రభుత్వ శాఖల్లో వివిధ సామాజిక వర్గాల్లో ఉన్న విద్యార్థులు ఉన్నతమైన ఉత్తమ సమాజ నిర్మాణం లో భాగస్వామ్యం కావాలని జీవితంలో ఎదిగే కొద్ది ఒదిగి ఉండాలని సూచించారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులుగా పనిచేస్తున్న వారితో పాటు పదిమందికి ఉపాధిని కల్పిస్తూ స్వశక్తితో ముందుకు రాణిస్తున్న విద్యార్థులను వారు అభినందించి ఆశీర్వదించారు అనంతరం పూర్వ విద్యార్థులు తమకు విద్యాబోధన చేసిన అధ్యాపకులకు తీపి జ్ఞాపికను అందజేశారు ఈ కార్యక్రమంలో నాటి కళాశాల ప్రిన్సిపాల్ నిమ్మల లక్ష్మారెడ్డి పేలపూడి బాలకృష్ణ ఉన్నం శీను బాబు మనాది రవీందర్ ఉడుతూరి నాగిరెడ్డి అమరేందర్ విజయ్ సత్యానారాయణ సోమిరెడ్డి లతోపాటు పూర్వ విద్యార్థులు డాక్టర్ సిరిసనగండ్ల శంకర్ సైదులు జనార్దన్ రెడ్డి నాగేశ్వరరావు, నాగరాజు, శ్రీను, సరిత, జానకమ్మ, సంతోషి,వసంత సరస్వతి,అరుంధతి కల్పనా సంధ్యా, రాణి పాల్గొన్నారు.

## జీబు జాతకు ఘన స్వాగతం



**కోదాడ,మేజర్ న్యూస్:** మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని సిఐటియు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం సంఘాల ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా సూర్యాపేట కమిటీల ఆధ్వర్యంలో జిల్లా నుండి బయలుదేరిన జీబు జాతకు ఆదివారం కోదాడలో ఆదివారం కోదాడలో సిపిఎంతోపాటు సంఘాల ఆధ్వర్యంలోఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి సైదులు మాట్లాడుతూ ఇటీవల తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని, జి రాంజీ బిల్లును ఉపసంహరించుకోవాలని, విద్యుత్, విత్తన బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఈనెల 18 నుండి 19 వరకు జీపు జాతాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నరేంద్ర మోడీ సర్కార్ పాలనలో ప్రజా వ్యతిరేక రైతు కార్మిక వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ సమస్యల్ని పరిష్కరించాల్సింది పోయి కొత్త సమస్యలను తీసుకువస్తున్నారు అని విమర్శించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాదివెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్య దర్శి వేల్పుల వెంకన్న, సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకట నారాయణ,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిఐటియు కోదాడ పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ నాయకులు, ఏం రామారావు కే వెంకటేశ్వర్లు బొల్లం సైదులు ముత్తయ్య నాగరాజు, సైదులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌కు వెంపటి విద్యార్థులు ఎంపిక



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** తెలంగాణ క్రీడ ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో హనుమకొండ బాలసముద్రం జేఎన్ఎస్ ఆవరణలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలకు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 4వ తరగతి ప్రవేశానికి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంపటి నుండి రాష్ట్రస్థాయిలో జరిగిన ఎంపికలో ఉత్తమ ప్రతిభ కనబరిచి చిర్రకీర్తన, గౌరు అక్షయ్ కుమార్ ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి మెమొంటో అందజేసి అభినందనలు తెలియజేశారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనర్సమ్మ మాట్లాడుతూ క్రీడా పాఠశాలలో ఒకే దగ్గర పాఠాలు,క్రీడా నైపుణ్య శిక్షణ ఉంటుందని,11 క్రీడాంశాల లో శిక్షణ ఇస్తారని అన్నారు. మా పాఠశాలలో చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నామని,విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మల్లెపాక రవీందర్, బండారు భవాని, జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రం, మాలోతు కృష్ణ, గుండ్ల ఆంజనేయులు,రామణబోయిన మౌనిక,అబ్బగాని మంజుల, శీలోజు రమాదేవి పాల్గొన్నారు.

## నేటి నుంచి ప్రధానమంత్రి సంసంద్ క్రీడలు ప్రారంభం

**రాజాపేట,మేజర్ న్యూస్ :**ప్రధానమంత్రి సంసద్ క్రీడ మహెూత్సవంలో భాగంగా సోమవారం నుంచి రాజాపేట గురుకుల పాఠశాలలో జరగబోయే ఆలేరు అసెంబ్లీ స్థాయి వాలీబాల్ పోటీలకు ఆదివారం పీడి వెంకటేశ్వర్లు సమక్షంలో ఆలేరు నియోజవర్గం సంబంధించి అన్ని మండలాల వాలీబాల్ టీమ్స్ సంబంధించి డ్రా ను రాజాపేట సర్పంచ్ మధు చేతుల మీదుగా తీశారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ శేఖర్ రెడ్డి,గాండ్ల నర్సింగరావు, కుమ్మరి లక్ష్మణ్,శంకర్, శ్రీకాంత్, మెండు భగవాన్ రెడ్డి, శ్రీశైలం,కోనేటి శ్రీరాంతదితరులు పాల్గొన్నారు.



# యుగ పురుషుడు నందమూరి తారక రామారావు

మిర్యాలగూడ, మేజర్ న్యూస్: కథానాయకుడిగా,ప్రజానాయకుడిగా తెలుగు ప్రజల గుండెలలో చెరగనిస్థానం సొంతం చేసుకున్న యుగ పురుషుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్లమోతు సిద్ధార్థ అన్నారు.మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని నందమూరి తారకరామారావు విగ్రహానికి మాజీ జెడ్పి చైర్మన్ సి.డి. రవికుమార్ తో కలిసి నల్లమోతుసిద్ధార్థ పూలమాల లువేసినివాళులుఅర్పించారు.ఈ సందర్భం గా మాట్లాడుతూ కారణజన్ముడు ,యుగపురుషుడు , పేదల పెన్నిధి నందమూరి తారక రామారావు సినీ వినీలాకాశంలో ధృవతార గా వెలిగి, రాజకీయ కురుక్షేత్రం లో అజేయుడైన ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడు అని కొనియాడారు.తెలుగుప్రజల ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు ఎన్టీఆర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ప్రాతఃస్మరణీయుడు అని కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన మహనీయుడు మనకు ఆదర్శంఅని, ఆయన వేసిన బాట అనుసరణీయమని తెలిపారు. అనంతరం పట్టణంలోని జ్యోతి ఆసుపత్రి నందు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు



చేయగా బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ రక్తదానంచేశారు. ఈకార్యక్రమములో బిఆర్ఎస్ నాయకులు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, జేర్రిపోతుల రాములు గౌడ్, పరిమి రామావతారం,వింజం శ్రీధర్, కునాల గోపాల కృష్ణ, తిరందాస్ విష్ణు, తుమ్మల ఫణి కుమార్,నల్లగంతుల నాగభూషణం, పాతూరిగౌతం, అన్నపర్తిగంగాధర్, మొండికత్తి లింగన్న,సత్యనారాయణ చారి, పెలపోలు హరిబాబు,చిన్నం రమేష్ బాబు, తిరుమల పాలు సురేష్,క్రాంతి,ఉమామహేశ్వర్, ఇండ్ల గణేష్,శివాజీ,పాతూరి ప్రసాద్తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**కోదాడ,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని ఆదివారం కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సేవా సమితి కమిటీ సభ్యులతో కలిసి మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా ఎన్టీఆర్ నిలిచిపోయారని, ఆయన తెలుగుజాతికే గర్వకారణం అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు, తెలుగు ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఎన్టీఆర్ తో పోటీ పడే వ్యక్తి చరిత్రలోనే లేరని అన్నారు. అనంతరం పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కాకతీయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి వేమూరి సురేష్, కోశాధికారి పోటు రంగారావు, గంటా సత్యనారాయణ, ఎటుకూరి రామారావు, డాక్టర్ మల్లెల సుబ్బారావు, గుళ్ళపల్లి సురేష్, కొత్త రాంబాబు, కాకర్ల వెంకటేశ్వర్ రావు, ముంద్ర రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి చైర్మన్ పీఠం కోసం వ్యూహాలు

## మున్సిపాలిటీలో వేడెక్కిన రాజకీయం
## మారుతున్న సమీకరణాలు
## కాంగ్రెస్ పార్టీ బూత్ ఇంచార్జిల నియామకం

**తిరుమలగిరి,మేజర్ న్యూస్ :** తిరుమలగిరి మున్సిపాలిటీ రిజర్వేషన్ విడుదల కావడంతో రాజకీయ నాయకలకు కొంత నిరాశ ఎదురయ్యింది. చైర్మన్ జనరల్ రిజర్వేషన్ కావడంతో మున్సిపాలిటీ లోని రాజకీయం ఒక్కసారిగా వేడెక్కాయి. తిరుమలగిరి మున్సిపాలిటీ లో మొత్తం 15 వార్డుల రిజర్వేషన్ లు 1వ వార్డు జనరల్ మహిళా, 2వ వార్డు బిసి జనరల్, 3వ వార్డు ఎస్సి జనరల్, 4వ వార్డు బిసి మహిళా, 5వ వార్డు జనరల్, 6వ వార్డు జనరల్ మహిళా,7వ వార్డు బిసి జనారల్, 8వ వార్డు జనరల్ మహిళా, 9 వ వార్డు జనరల్, 10వ వార్డు ఎస్టి జనరల్, 11వ వార్డు జనరల్ మహిళా,12వ వార్డు ఎస్సి మహిళా,13వ వార్డు జనారల్ మహిళా, 14వ వార్డు జనరల్, 15వ వార్డు ఎస్సి జనరల్ రిజర్వేషన్ లు వెలువడడంతో తిరుమలగిరి మున్సిపాలిటీ లోని రాజకీయ ఆశావాహులు ఖంగుతిన్నారు. మున్సిపాలిటీలో అధికార కాంగ్రెస్ కు చెందిన ఆశావాహులకు గట్టి దెబ్బ తగిలింది. ఊహించుకుంది ఒకటైతే రిజర్వేషన్ మరోలా రావడంతో తలలు పట్టుకుంటున్నారు . ఏంతో ఆశతో ఉన్న వారికి రిజర్వేషన్ లు కలిసిరాక పోవడం తో అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏ వార్డులో పోటీ చేయాలో, పోటీ చేస్తే గెలుస్తామ లేదా అనే సందేహంతో పోటీ దారులు ఆందోళనలతో ఉన్నారు.

**చైర్మన్ పీఠం కోసం వ్యూహం..**

మున్సిపాలిటీ చైర్మన్ పీఠం జనరల్ రిజర్వేషన్ కావడం తో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ లు చైర్మన్ పీఠం కోసం ఎవరికీ వారు




వ్యూహాలు పన్నుతున్నారు. చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవసం చేసుకునేందుకు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 15 వార్డులకు బూత్ ఇంచార్జి లను నియమించింది. 1 వార్డు దారావత్ జుమ్మిలాల్, 2వ వార్డు రేగోటి రవి, 3 వ వార్డు కడియం పరమేశ్వర్, 4వ వార్డు బుక్క శ్రీనివాస్, 5వ వార్డు పానగంటి నర్సింహా రెడ్డి, 6వ వార్డు చిల్లం చెర్ల విజయ్ కుమార్, 7వ వార్డు పసుపులేటి వెంకట్ రెడ్డి, 8వ వార్డు చామకూరి శ్రీనివాస్, 9వ వార్డు భయ్యం వెంకన్న, 10వ వార్డు కొమ్ము సోమన్న, 11వ వార్డు బోయపల్లి కిషన్, 12వ వార్డు ఏ. అశోక్ రెడ్డి, 13వ వార్డు గుడిపాటి సైదులు, 14వ వార్డు ఇందుర్తి వెంకట్ రెడ్డి, 15వ వార్డు ఆకుల బుచ్చి బాబు లను వార్డు ఇంచార్జి లుగా నియమిస్తూ ప్రకటన విడుదల చేశారు.

# ఘనంగా చండీ హెూమం



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి పట్టణంలో స్ఫూర్తి కాలేజి దగ్గర గురిజ అశోక్ స్వామి వారు నిర్మాణంచేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ కాళీమాత ఆలయంలో ప్రతి అమావాస్యనాడు జరుపుకునే శ్రీ మహచండి హెూమం ఆదివారం నాడు ఆలయ వ్యవస్థాపకులు గురుజ అశోక్ స్వామి ఆలయ అర్చకులు ఉత్తరపల్లి నరసింహచార్యులు మణికంఠ చార్యుల ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందగా గణపతి పూజ,నవగ్రహ మండపం పూజ,శ్రీ రేణుక ఎల్లమ్మ, కాళీ మాత విగ్రహలకు పంచా మృత అభిషేకం,నూతన పట్టు వస్త్రా అలంకరణ,మహాచండి హెూమం,నిర్వహించారు ఈ కార్యక్రమం లో గురుజ అశోక్ శివాని, గురుజక్రాంతి సంధ్య, దండంపల్లి మధు శైలజ,ఉపేంద్ర చారి (చార్మి ) సైదులు వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి

**ఆలేరు, మేజర్ న్యూస్:** ప్రజలే దేవుళ్లొ సమాజమే దేవాలయరొ అనే మహత్తర సిద్ధాంతంతో రాజకీయాల్లోకి ప్రవేశించి,తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,తెలుగు ప్రజల ఆరాధ్య దైవం,కీ.శే. నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి సందర్భంగా ఆలేరు పట్టణంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆలేరు పట్టణంలోని స్థానిక రైల్వే గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ప్రజలకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చి పేదల పక్షాన నిలబడి పాలనను ప్రజల ముంగిటకు తీసుకువచ్చిన మహానేత అని కొనియాడారు.రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ద్వారా పేదలకు భరోసా కల్పించారని, మండల వ్యవస్థను తీసుకువచ్చి పరిపాలన వికేంద్రీకరణకు బాటలు వేశారని తెలిపారు.మహిళలకు ఆస్తి హక్కులు,బడుగు వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో ఎన్టీఆర్ పాత్ర చిరస్మరణీయమని అన్నారు.తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి తెలియజేసిన నాయకుడు ఎన్టీఆర్ రని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు.యువత



ఆయన ఆదర్శాలను అనుసరించాలని,సేవాభావంతో సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మల్ రెడ్డి సాంబిరెడ్డి,టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగ సంతోష్,టి.డి.పీ పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డెమాన్ వెంకటేష్,కుడికాల రాహుల్,తదితర పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అక్కమ్మకు నివాళులర్పించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**కోదాడ, మేజర్ న్యూస్:** విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న అక్కమ్మ మృతదేహానికి స్వేరోవ్యవస్థాపక అధ్యక్షులు, బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నివాళులర్పించారు. అదేవిధంగా మలిదశ తెలంగాణ ఉద్యమకారులు రాయపూడి వెంకటేశ్వరరావు (చిన్ని) పందిరి నాగిరెడ్డి,కుమారులు మంద శ్రీను,మంద శ్రీకాంత్ స్వేరోస్ చీఫ్ కన్వీనర్ బల్గురి దుర్గయ్య, చడపంగు రవికుమార్,కర్ల సుందర్ బాబు, పంది తిరపయ, కర్ల కాంతారావు,కాజా భాయ్, షమ్మీ, జడ్పీ వాకర్ సభ్యులు విశ్రాంత ఉద్యోగులు నివాళులర్పించారు.

# అయ్యా నన్ను పట్టించుకోండి..

## నిండుకుండలా ఉన్న నన్ను ఒంటరిని చేశారు
## దీనంగా ఎదురుచూస్తున్న వసతి గృహం



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ఆనాటి షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వసతి గృహాన్ని నేను ఆనాటి రోజుల్లో విద్యార్థినిలతో కళకళలాడుతూ నా ఒడిలో షెడ్యూల్ కులాల పిల్లలతో నిండుగా ఉండే నన్ను నాటి పాలకులు నన్ను పట్టించుకోకుండా ఒంటరిని చేసి ప్రైవేటు కాంప్లెక్స్ కి తరలించి నన్ను ఒంటరిని చేశారు, చిన్న చిన్న మరమ్మతులు చేస్తే నేను మళ్ళీ ఆనాటి వైభోగాన్ని పిల్లలకు అందియగలుగుతాను నా ఒడిలో విద్యార్థినీలతో నిండుకుండలా ఉండ గలుగుతాను పాలకుల పాపమో అధికారుల నిర్లక్ష్యం మో కానీ నన్ను పట్టించ ుకోవడం లేదు ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు నా వైపు ఒక్కసారి చూసి నన్ను పట్టించుకోగలరని విన్నవించుకుంటున్నాను, అంటూ దీనంగా చూస్తున్న ఆనాటి షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వసతి గృహం, అయ్యాధి కారులారా, జిల్లా యంత్రాంగం ఆదేశాల మేరకు అప్పటికప్పుడే పనులు జరిగినట్టు ఫోటోలకే ఫోజులు కాకుండా, ప్రభుత్వ భవనాల వైపు మీ దృష్టి సారించి ప్రభుత్వ ఆస్తులను మరమతులు చేపట్టి కాపాడాలని మళ్లీ పూర్వవైభోగం తీసుకురావాలని పలువురు ఆరోపిస్తున్నారు.

## గిరిజన సర్పంచ్‌కు ఘన సన్మానం




**తిరుమలగిరి. మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం రాఘవపురం గ్రామపంచాయతీ సర్పంచ్ ధరావత్ చిరంజీవి నాయక్ ను లంబాడి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర ట్రైబర్ చైర్మన్ డా.తేజావత్ బెల్లయ్య నాయక్ శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లంబాడి హక్కులపోరాటసమితి రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్ రాంబాల్ నాయక్, జాతీయ కార్యదర్శి భూక్య కోటేష్ నాయక్, ధరావత్ నాగన్న, సందీప్ నాయక్, శ్రీమన్ నాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఆదివారం రోజున ఘనంగా ఎన్టీఆర్ 30 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంటు కార్యదర్శి లింగాల యాదయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి , పట్వారీ ,పటేల్ వ్యవస్థ ను తిసేసినఅబశ్రీశ్రీ గోప్ప కొనియాడారు. తెలుగు వాడి ఆత్మగౌరవం ప్రపంచానికి చాటిచెప్పిన ఒక ధీరుడు రాజకీయం అంటే అర్థం కాని రోజుల్లో వంటింట్లో ఉన్న ఆడపడుచులు సైతం ప్రజాస్వామ్యం గురించి తెలుసుకునే విధంగా చైతన్యం నింపిన ఒక మహా ప్రజాస్వామ్యవాది పేదవాడి కడుపు ఎలా నిండాలి అని తపన పడిన ఒక ఆదర్శ వాదని ఆయన అన్నారు.ఆయన ఆశయాల కోసం అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మాజీ చింత లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రాజు, జిల్లా నాయకులు చెన్నారపు సత్తయ్య, బొబ్బలి మల్లేష్, పాల్గొన్నారు.

## మండలంలో చిరుత కలకలం..
## లేగ దూడపై దాడి





**తుర్కపల్లి , మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామ పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎఫ్ఓ సుధాకర్ రెడ్డి కోరారు. ఆది వారం తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామ ఫారెస్ట్ ప్రాంతంలో పులి సంచారం చేసి గ్రామానికి చెందిన రైతు మాటూరి కృష్ణ బావి వద్ద ఒక లేగ దూడను చంపి, మరొక చిన్న లేగ దూడను పులి అపహరించుకు పోయిందని తెలియడంతో ఆయన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలిం చారు. పులి సంచరించినట్లు నిర్ధారించినట్లు తెలిపారు. 24 గంటలు వరకు తమ సిబ్బంది చుట్టుపక్కల ఫారెస్ట్ లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామస్తులు అందరూ అప్రవ ుత్తంగా ఉండాలని, తమ వ్యవసాయ బావుల వద్ద ఉన్న పశువులను ,మేకలను తమ ఇంటి వద్దకు తీసుకొని వెళ్లి కట్టేసుకోవాలని అన్నారు. ఒంటరిగా బావుల వద్దకు వెళ్లవద్దని, గుంపులుగా వెళ్లాలని అన్నారు. బావుల వద్ద వ్యవసాయ పొలాలకు కరెంటు షార్ట్ లు పెట్టవద్దని ఈవిధంగా పెట్టినచో కరెంటు షార్ట్కు పులి చనిపోవడం జరుగుతుందని అది చనిపోతే అట్టి రైతులపై కేసులు నమోదు చేయడంజరుగుతుందని అన్నారు. టైగర్ను రక్షించేబాధ్యత అధికారులతో పాటు ప్రజల పైన కూడా ఉందని అన్నారు. చుట్టుపక్కల ప్రాంత ప్రజలు రాత్రి సమ యాల్లో ఒంటరిగా బావుల వద్దకు, పరిసర ప్రాంతాలకు వెళ్ళవద్దని సూచిం చారు.కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్ రమేష్ నాయక్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జావిద్ హుస్సేన్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శాలిని, శేఖర్ రెడ్డి, పార్వతి, ఎల్లేశం ,ఫారెస్ట్‌బీట్‌ఆఫీసర్లు నర్మదా,శ్రీనివాస్, మల్లేశం,లిఖిత,పురుషోత్తం పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతాన్ని పరిశీలించిన డి.ఎస్.పి



**తుర్కపల్లి , మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామ శివారులో పులి రెండు దూడలను చంపిన ప్రదేశాన్ని ఆదివారం డిఎస్పి శ్రీనివాస్ నాయుడు పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన అటవీ శాఖ అధికారులతో కలిసి ముందస్తు చర్యలపై సూచనలు చేశారు. సమీప గ్రామస్తులను కూడా అప్రమత్తం చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట రూరల్ సిఐ మాదాసు శంకర్ గౌడ్, ఎస్ఐ మహమ్మద్ తకియోద్దీన్, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో ఢిల్లీ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ డప్పు కళ



**ఆలేరు, మేజర్ న్యూస్:** జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని డిల్లీ పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న కార్యక్రమంలో తెలంగాణ సంప్రదాయ డప్పు కళ ప్రదర్శనకు ఆలేరు మండలం షారాజీపేట గ్రామానికి చెందిన యువ కళాకారులకు అరుదైన అవకాశం లభించింది.ఎంపికైన యువకులు ఇప్పటికే డిల్లీకి బయలుదేరి,అక్కడ జరుగుతున్న సాధన శిబిరాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారు.తెలంగాణ సంస్కృతిని జాతీయ వేదికపై ప్రతిష్టాత్మకంగా ప్రదర్శించాలనే సంకల్పంతో సాధన చేస్తున్నారు.ఈ కార్యక్రమానికి శిక్షణ,మార్గదర్శకత్వం అందిస్తున్న అందే మ్యూజిక్ అకాడమీకి చెందిన,ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అంగడి భాస్కర్ (అందే),ఈ ప్రతిష్టాత్మక ప్రదర్శనలో కళాకారులు కంతి దిలీప్,కంతి విక్రం, ¬ ร.సందీప్,కె.ప్రశాంత్,కందుల నాగరాజు,గాదపాక అజయ్,పంగ విజయ్, గాదపాక ఫణిందర్,గాదపాక దినేష్,చంద్రశేఖర్, నరసింహ, రవితేజ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.ఇదే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన డప్పు కళాకారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. షారాజీపేట గ్రామానికి చెందిన యువతకు ఈ అవకాశం లభించడం గ్రామానికి గర్వకారణంగా మారిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చేపూరి పెద్దవెంకటయ్య కుటుంబానికి పరామర్శ



**చండూరు, మేజర్ న్యూస్:** మండలం కొండాపురం గ్రామానికి చెందిన చేపూరి పెద్ద వెంకటయ్య రెండు రోజుల క్రితం మృతి చెందారు. కొండాపురం వాస్తవ్యులైన సూర్యాపేట ఎస్పీ కొత్తపల్లి నర్సింహ గౌడ్ మృతుడు పెద్దవెంకటయ్య తన చిన్ననాటి స్నేహితుడు కావడంతో ఆదివారం కొండా పురం గ్రామానికి వచ్చి వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తండ్రి చేపూరి లింగయ్య, తల్లి పాపమ్మ, వెంకటయ్య సోదరులైన మాజీ ఎంపిటిసి చేపూరి యాదయ్య, ఇరిగేషన్ డిఈ చేపూరి చక్రపాణి, సూర్యాపేట ఎమ్మార్వో చేపూరి కృష్ణయ్య లను, భార్య చంద్రమ్మ, కుమారుడు జగదీష్, కూతురు నాగమ్మ మరియు అల్లుణ్ణి పరామర్శించారు.

## నూతన పాలకవర్గానికి సన్మానం



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నీర్నిముల గ్రామంలోఎంప్లాయిస్ అసోసియేషన్ నీర్నెముల వారి ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి , ఉపసర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్, పాలకవర్గానికి ఆదివారం రోజున గ్రామపంచాయతీ ఆవరణ లో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మన గ్రామ వాస్తవ్యులు బండ జగన్ మోహన్ రెడ్డి కూతురు బండ సౌమ్య ల్యాబ్ టెక్నీషి యన్‌గా , ఎంబీబీఎస్ పూర్తి చేసిన తిరుగుడు మమత మల్లికార్జున్ కూతురు తిరుగుడు సాయి హర్షిత, ముత్యాల లింగయ్య రాణి కూతురు ముత్యాల దివ్య, నెర్లకంటి యాదయ్య కూతురు నెర్లకంటి అఖిలను సన్మానించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతు యువత చెడు అలవాట్లు వైపు వెళ్లకుండ సన్మార్గంలో నడవాలని, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్న ఊరికి పేరు తీసుకురా వాలని పిలుపునిచ్చారు, అదేవిధంగా గ్రామ అభివృద్ధిలో మా సహాయ సహకా రాలు ఎల్లవేళలా ఉంటాయని అధ్యక్ష కార్యదర్శులు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలోఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు గంగుల సోమేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నోముల యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుర్వి శ్రీనివాస్, తిరుగుడు మల్లికార్జున్, నోముల నరసింహ, గంగుల రామ్ రెడ్డి, నాగటి సోములు, నాగటి స్వామి, నోముల రాజశేఖర్, ముత్యాల మధు, ముత్యాల నవ్య పాల్గొన్నారు.

# స్వప్రయోజనాల కోసమే సస్పెండ్ నాటకం



**మిర్యాలగూడ (మాడ్గులపల్లి), మేజర్ న్యూస్:** తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసమే మాడ్గులపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తమను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నాయకులు పిల్లుట్ల బక్కయ్య, కట్టా వెంకటరెడ్డి, కోడూరు వెంకన్న, లు ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో కర్ణం లింగయ్య నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో మాడ్గులపల్లిగ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తనకు పోటీ చేసే అవకాశంకల్పించగా మంత్రి నిర్ణయానికి విరుద్ధంగా ప్రస్తుత సర్పంచ్ ఆరూరి నరేష్ నామినేషన్ వేయడం జరిగింద ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తాను పోటీ నుండి వైదొలికి అరూరి నరేష్ కుసంపూర్ణమద్దతు ప్రకటించడవే ఎకాకుండా వ్యక్తిగతంగా రూ.లక్షరూపాయలు ఖర్చు చేసిగెలిపించడం జరిగిందన్నారు. ఓడ ఎక్కినంత సేపు ఓడ మల్లయ్య, ఓడ దిగాక బోడ మల్లయ్య అన్న చందంగా స్థానిక సర్పంచ్ ఆరూరి నరేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న గౌడ్ ల ప్రవర్తన ఉందని పిల్లుట్ల బక్కయ్య ఆరోపించారు. గత పార్లమెంటు ఎన్నికల సందర్భం గా పార్టీ ఇచ్చిన డబ్బులను కొందరు తమ వద్దనేఉంచుకొని కాలయాపన చేస్తుండగా లెక్కలు చెప్పమని ప్రశ్నించి నందుకే పొమ్మనలేక పొగబెట్టినట్లుతమపై సస్పెండ్ నాటకం ఆడుతున్నారన్నారు. గతంలో గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వకుండా ప్రత్యర్థి పార్టీకి మద్దతు తెలిపి ఓట్లు వేయించిన నాయకులపై ఎందుకుచర్య తీసుకోలేదో సమాధానం చెప్పాలనిఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ విధానాలకు కట్టుబడి ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న తమపై కావాలనే కొందరు స్వార్ధపరులు జట్టుగా ఏర్పడి తమకు కోరగాని కొయ్యగా మారామనే నేపంతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం అనైతికమన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేశామనే ఆరోపణలను ఖండించారు.దమ్ముంటే తమపై చేసిన ఆరోపణలను రుజువు చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ నుండి తమను సస్పెండ్ చేసే అధికారం ఎవరికి లేదన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి ఉంటే ఆ పార్టీలోకి మారే కట్టా సిద్ధార్థ రెడ్డి పన్నిన కుట్రలో భాగమే కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే నాయకులను బహిష్కరించడం అన్నారు. గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కావాలనే ఆశతో వార్డు సభ్యుడిగా పోటీ చేసి ఓటమిని చెవి చూసిన నాయకుడు తన కులానికి చెందిన వ్యక్తి సర్పంచ్ గా పోటీ చేయగా కనీసం ఓటు అడగడానికి రాని వ్యక్తి తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ నుండి తమను బహిష్కరిస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని భేషరతుగా వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా ఎన్టీఆర్ 30 వ వర్ధంతి



**కోదాడ, మేజర్ న్యూస్:** సినీ రంగంలో యుగపురుషుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతిని ఆదివారం కోదాడ పట్టణ శీ లో పార్టీ నాయకులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం క్రాస్ రోడ్డులో, మున్సిపాలిటీ పక్కన ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. యన్ టి రామారావు పార్టీ స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి ప్రపంచంలోనే మొదటిసారిగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహనీయుడు అని కొనియాడారు, ఆయన పారాలలో పేదలకు ఎంతో న్యాయం జరిగిందని, ఎన్నో సంస్కరణ లు తీసుకొచ్చాడు అని, ఆ తర్వాత పార్టీ పగ్గాలు చేపట్టిన పార్టీ పగ్గాలు చేపట్టిన చంద్రబాబు నాయుడు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళున్నారని అన్నారు. అనంతరం అన్నదానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ హడాక్ కమిటీ సభ్యులు ఓరుగంటి ప్రభాకర్. ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏటుకూరి రామారావు.తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు గుళ్ళపల్లి సురేష్, ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, మోతే మండల పార్టీ అధ్యక్షులు కోడేవాస్, అనంతగిరి మండలం పార్టీ ఉపాధ్యక్షులు ఏటుకూరు సురేష్, రేవంత్ రెడ్డి, వట్టికూటి సైదయ్యగౌడ్, కోదాటి గురవయ్య, గంధం రామకృష్ణ, ముంద్రారవికుమార్,షేక్ హబీబ్, చల్లా ఏడుకొండలు. షేక్ బాబా షర్ఫుద్దీన్. సజా రామ్మోహన్ రావు,నాగేశ్వరావు ,కొత్తా రాం బాబు. సురభినర్సయ్య. మల్లెలనాగేశ్వరావు, ముత్తవరపు కోటేశ్వర రావు.గద్దేమురళి,సూర్యం, మైకు నాగులు,చల్లాబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు



**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల మండలంలోని గుంద్రాంపల్లి గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగు ప్రజల ఆరాధ్య నేత, టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి వేడుకలను టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బత్తుల లక్ష్మీప్రసన్న నర్సింహ గౌడ్ హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీఆర్ అని, పేదలు, మహిళలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు.ఎన్టీఆర్ ప్రజాజీవితంలో చేసిన సేవలు, రాజకీయాల్లో తీసుకువచ్చిన సంస్కరణలను అభిమానులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. రాజకీయాలను సేవగా మలిచిన నాయకుడు ఎన్టీఆర్ అని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బత్తుల లక్ష్మీప్రసన్న నర్సింహ గౌడ్‌ను టీడీపీ ఆధ్వర్యంలో నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సీమ లింగయ్య, సీనియర్ నాయకులు బొడిగె విజయ్ కుమార్ గౌడ్, మిద్దెల యాదగిరి, మాజీ సింగిల్విండో చైర్మన్ అంతటి శ్రీనివాస్ గౌడ్, రత్నం నర్సింహ, జవాజి మత్స్యగిరి, మిద్దెల రామలింగయ్య, అంబాల మారయ్య, బొడిగె యాదయ్య, గోపగోని భాషా, బడే అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి



**మునగాల, మేజర్ న్యూస్ :**మండల పరిది లోని నర్సింహాపురం గ్రామం లో స్వర్గీయ నందమూరితారక రామారావు 30 వర్ధంతిసందర్భంగా గ్రామం లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహా నికి గజ మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ వేమూరి సత్య నారాయణ పాల్గొని. పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ తరాలు మారినా తరగని అభిమానం చూరగొన్న మహనీయిడని తెలుగు జాతికి తెలుగు సంస్కృతికి తెలుగు భాషకు ఎనలేని సేవలు అందించి. తెలుగు వారి ఖ్యాతి ని దశ దిశలా వ్యాపింప జేసిన. మహానుభావులని. సమాజమే దేవాల యం ప్రజలే దేవుళ్ళు అని నమ్మిన సిద్ధాంతం కోసం పేదలకు కూడు గూడు గుడ్డ ను అందించిన జన నేత, నాడు యువతకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు రాజకీయ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన గొప్ప రాజకీయ వేత్త అని ప్రతిఒక్కరు ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో, గ్రామ ఉప సర్పంచ్ రెడ్డబో యిన ప్రశాంత్ తెలుగు దేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కేశబోయిన నాగరాజు నూతన కార్యవర్గ సభ్యులు. వీరబోయిన వీరాస్వామి. మారేపల్లి శ్రీను. కిన్నెర మనోజ్. ఎన్టీఆర్ అభిమానులు కారంగుల సైదులు. అల్లి చిన్న రామయ్య. వీరబోయిన వినోద్. అల్లి చిన్న వెంకయ్య. వీరబోయిన నారయ్య .అయినాల వాసు.పుల్లూరి ఆది నారాయణ. చిన్న.యాదగిరి. నాగరాజు . హరీష్. మనోజ్ . సతీష్. వెంకన్న గిరి .రామయ్య..గురవయ్య పాల్గొన్నారు.

## అపరిచిత లింకులను క్లిక్ చేసి మోసపోవద్దు



**చింతపల్లి, మేజర్ న్యూస్ :** అపరిచిత లింకులను క్లిక్ చేసి మోసపోవద్దని, సోషల్ మీడియా వేదికగా సాగుతున్న సైబర్ మోసాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎస్సై ముత్యాల. రామ్మూర్తి చింతపల్లి మండల ప్రజ లను హెచ్చరించారు. వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపుల్లో ప్రచారమయ్యే అనుమానాస్పద లింకుల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు.గత కొద్ది రోజులుగా వాట్సాప్ గ్రూపులో 5 వేలు రూపాయలు వచ్చాయి, అంటూ వాట్సాప్ లింకులను ఓపెన్ చేసి ఖాతాలను ఖాళీ చేసుకోవద్దని ఘాటుగా హెచ్చరించారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## ఎన్టీఆర్ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**చింతపల్లి, మేజర్ న్యూస్:** మండల కేంద్రంతో పాటు మాల్ వెంకటేశ్వర్ నగర్ లో ఆదివారం నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు భారీ చిత్రపటాని ఏర్పాటు చేసి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా స్వర్గీయ యన్టీఆర్ ు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రవేశపెట్టిన పథకాలు,కిలో బియ్యం రెండు రూపాయలు,సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ళ నిర్మాణం, రైతులకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు,త్రాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితర సాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథ కాలతో చరిత్ర గతిని మార్చిన మహనీయుడు అని అన్నారు.తెలుగుదేశ పార్టీ పుట్టిన తెలంగాణలో పార్టీ జెండాను రెపరెపలాడే విధంగా కృషి చేస్తామని జిల్లా నాయకులు వుప్పల .రమేష్ కార్యకర్తలు ప్రమాణం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ టిడిపి నాయకులు రావిరాల. సీనయ్య ,, పాండు, సత్తయ్య ,రెడ్డగోనీ. పెద్దయ్య రామకృష్ణ ,పుల్లయ్య పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పథకం దేశానికి ఆదర్శం

**చింతపల్లి, మేజర్ న్యూస్:** ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు అందిస్తున్నట్లు తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల .స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో మిషన్ భగీరథ పైపు లైన్ లీకేజీల మరమత్తులు చేపట్టారు.ఈ సందర్భంగా మాటాడుతూ..ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా సురక్షిత తాగు నీరు అందించనున్నట్లు తెలిపారు. ప్రజల కలను సాకారం చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ భగీరథ పథకం తీసుకురావడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన .వెంక టయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్ ధరణిపతి. రమణారావు,వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ, మాదగోని కృష్ణ గౌడ్,గంటెల .అలివేలు,దాసరి కళమ్మ ముత్తయ్య,రెడ్డి పద్మ పరమేష్,మర్ల .యాదగిరి యాదవ్ (యన్.టి.ఆర్)సిమర్ల .పర్వతాలు యాదవ్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

**పెన్ పహాడ్, మేజర్ న్యూస్:** అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సిఐటియు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని, జి రాంజీ బిల్లును ఉపసంహరించుకోవాలని, విద్యుత్, విత్తన బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఈనెల 18 నుండి 19 వరకు జరిగే జీపు జాతా ఆదివారం పెన్ పహాడ్ మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ సర్కార్ పాలనలో ప్రజా వ్యతిరేక రైతు కార్మిక వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ సమస్యల్ని పరిష్కరించాల్సింది పోయి కొత్త సమస్యలను తీసుకువస్తున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో విబిజి రామ్జి అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. పాత చట్టాన్ని మహాత్మా గాంధీ పేరును తొలగించడమే ప్రధాన ఉద్దేశంతో పలకడానికి వీలు లేనటువంటి హిందీ ఇంగ్లీష్ పదాలతో కూడిన వికాసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు .ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం కొరకు ఈ పథకంలో 100 రోజుల పనిని 125 రోజులకు పెంచుతున్నామని ప్రజలను నమ్మించడం కోసం 125 రోజులకు పెంచారని చెప్పారు. రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు 200 రోజుల పని దినా లు కల్పించాలని చాలా సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నారని అన్నారు. 125 రోజుల పని నోటిఫైడ్ ఏరియాలకు మాత్రమే వర్తిస్తుందని బిల్లులో పేర్కొందన్నారు .కేంద్ర ప్రభుత్వము గత చట్టంలో 90 శాతం నిధులు ఇవ్వాల్సి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10% మాత్రమే ఖర్చు చేసేది అన్నారు. కానీ ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేయడం కొరకు రాష్ట్రాలు 40 శాతం వాటా చెల్లించాలని ఈ చట్టంలో పొందుపరిచారని విమర్శించారు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు



నిధులు ఇవ్వకపోవడం వల్ల ఉపాధి హామీ పనులు ఆగిపోతాయన్నారు .ఈ విధంగా ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం అవుతుందని చెప్పారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని దీని ద్వారా కార్మికుడు సంఘం పెట్టుకునే హక్కు నీ సమ్మె చేసే హక్కుని కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిన నరేంద్ర మోడీ సర్కార్ రైతులు పెద్ద ఎత్తున సంవత్సర కాలంగా పోరాటం చేసి అనేకమంది అమరులై నరేంద్ర మోడీ మెడలువంచి రెండు చేతుల క్షమాపణ చెప్పించిన ఘనత రైతు పోరాటందని అన్నారు. వెంటనే తప్పుడు చట్టాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు,, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గుంజా వెంకటేశ్వర్లు, సిఐటియు మండల నాయకులు ఒగ్గు శ్రీను, మట్టయ్య, ఎల్లమ్మ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలభివృద్ధి సాధ్యం



**మునుగోడు,మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలభివృద్ధి సాధ్యం అని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని రావి గూడెం గ్రామానికి చెందిన సర్పంచ్ కంటెస్టెంట్ అభ్యర్థి గుర్రం శీను తో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, అలాగే పది కుటుంబాలు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరిగాయని, గ్రామాలకు అవసరమైన మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలయ్యాయని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో గుర్రం రాజు,గుర్రం వెంకటేష్,గుర్రం శ్రీను, గుర్రం వెంకటేష్,కొమ్ము స్వామి,కొమ్ము స్వామి,తీగల రవి,గుర్రం జానీ,ఎంపల్ల శంకర్,గుర్రం రాజు, గుర్రం యాదగిరి,గుర్రం నరసింహ లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సంయుక్త కార్యదర్శి మదనబోయిన పరమేష్ యాదవ్,సోషల్ మీడియా కన్వీనర్ ధోటి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్ ఆవిష్కరించిన నవీన్ నికోలస్



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** పిఆర్ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందిస్తున్న రాష్ట్ర విజన్ బుక్ హైదరాబాద్ లో స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి ఆర్ ఆర్ ఫౌండేషన్ వారు విద్యార్థుల అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతి విద్యార్థుల మంచి ఫలితాలకై ఈ మెటీరియల్ ఉపయోగపడుతుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రాక్టీస్ చేయాలని దీంతో పాటు మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరే విధంగా ప్రభుత్వంతో పాటు పి ఆర్ ఆర్ లాంటి ఫౌండేషన్ వారు విద్యార్థుల చేయూత కోసం భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు నిర్వహించాలని ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్, పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని సర్పంచ్‌లకు సన్మానం

**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఉమ్మడి చందంపేట మండల పరిధిలో ఇటీవల జరిగిన ఎన్నికలో పోటీ చేసి గెలుపొందిన దళిత సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డు మెంబర్స్ ని దేవరకొండ నియోజకవర్గం ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ఘన సన్మానించారు.ముఖ్య అతిథులుగా నల్లగొండ జిల్లా ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు రామంజి సైదులు హాజయ్యారు.రాష్ట్ర నాయకులు కంబాలపల్లి వెంకటయ్య,రాష్ట్ర కన్వీనర్ ఆరేకంటి యేసయ్య, నియోజకవర్గ ఇంచార్జ్ పొత్తెం సహదేవుడు పట్టణ అధ్యక్షులు పొట్ట ప్రభు,జిల్లా కార్యదర్శి ఎర్ర గిరి,ఆధ్వర్యంలో సర్పంచులు పులికంటి సుధాకర్ నేరడుగొమ్ము మండల కేంద్రం,పంబాల స్వాతి ముత్యం తిమ్మాపురం,చాట్ల చిరంజీవి చిత్రియాల,గుద్దేటి నాగార్జున గాగిళ్ళాపురం,చేపూరి సరస్వతి కొండల్ పెద్దమూల, మూర్పునూతల ఉప సర్పంచ్ నాగిళ్ల శ్రీశైలం లను నియోజకవర్గ మండలాలు దేవరకొండ,మల్లేపల్లి,చింతపల్లి,పి.ఏ పల్లి,గుడిపల్లి,చందంపేట, డిండి,నేరడుగొమ్ము,ఆయా మండలాల పరిధిలో గ్రామాల సర్పంచ్ లను పూలమాల వేసి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.దేవరకొండ ఐబీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ తెలంగాణ జిల్లా అధ్యక్షులు రామాంజి సైదులు మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల స్థానిక సంస్థలలో సర్పంచ్ ,ఉప సర్పంచ్ లుగా స్థానిక ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కావడం దళిత



జాతికి గర్వకారణం అన్నారు.మీ దిక్సూచితో రాబోయే రోజులలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలో భాగంగా హక్కులు ఆత్మగౌరవం రాజ్యాధికారం అనే నినాదంతో రాబోయే తరాలకు మీరు మీ సేవ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల అధ్యక్షులు మారేపల్లి యాదగిరి,చింతపల్లి మండల అధ్యక్షులు ఏసు,చందంపేట అధ్యక్షులు కొండ్రపల్లి నగేష్, గుడిపల్లి మండల అధ్యక్షులు ఎర్ర వంశీ,ఎంఎస్ఎఫ్ జిల్లా అధ ్యక్షులు హరికృష్ణ, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి సీతయ్య,ఎంఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు నాగేష్,దేవరకొండ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మారేపల్లి గిరి మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టి పెట్టాలి

**మర్రిగూడ, మేజర్ న్యూస్:** యువత చదువుతోపాటు క్రీడలపై కూడా దృష్టి పెట్టాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను మాజీ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ క్రీడలు యువకుల మధ్య స్నేహ భావాలు పెంపొందించడమే కాకుండా ఐకమత్యానికి అన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జాతీయస్థాయిలో ఉత్తమ స్థానంలో ఉన్నారని గుర్తు చేశారు. అనంతరం సర్పంచ్ సంతోష్ యాదవ్ మాట్లాడుతూ శ్రీ ముత్యాలమ్మ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో ఇక నుంచి ప్రతి ఏట మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించినట్లు ప్రకటించారు. క్రీడాకారులు సహకరించి టోర్నమెంటును విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, రాష్ట్ర నాయకులు అనంతరాజు గౌడ్, వైస్ ఎంపీపీ కట్కూరి



వెంకటేష్ గౌడ్, సర్పంచ్లు వెంకటేష్, ఆమ్బోతు సీతారాం నాయక్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అపరిచిత లింకులను క్లిక్ చేసి మోసపోవద్దు



**మునగాల, మేజర్ న్యూస్ :** అపరిచిత లింకులను క్లిక్ చేసి మోసపోవద్దని, సోషల్ మీడియా వేదికగా సాగుతున్న సైబర్ మోసాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎస్సై ప్రవీణ్ కుమార్ మండల ప్రజలను హెచ్చరించారు.వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపుల్లో ప్రచారమయ్యే అనుమానాస్పద లింకుల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ ఆదివారం ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు.గత కొద్ది రోజులుగా వాట్సాప్ గ్రూపులో 5 వేలు రూపాయలు వచ్చా యి. అంటూ వాట్సాప్ లింకులను ఓపెన్ చేసి ఖాతాలను ఖాళీ చేసుకో వద్దని ఘాటుగా హెచ్చరించారు. సైబర్ ప్రజలు మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

సోమవారం
19 జనవరి 2026
సూర్య


# మద్యం షాపుల సమయపాలనలో రాజీ పడే ప్రసక్తే లేదు



**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు నియోజకవర్గంలో మద్యం షాపుల సమయపాలనలోనూ, మద్యం నియంత్రణ విషయంలోనూ రాజీ పడే ప్రసక్తే లేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మద్యం వ్యాపారులకు తేల్చి చెప్పారు.ఆదివారం మౌని అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ప్రాచీన శివరామ క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శివయ్యకుఅభిషేకం చేశారు.అనంతరం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయానికి చేరుకున్న ఎంఎల్ఏ తనని కలవడానికి వచ్చిన కొంతమంది మద్యం వ్యాపారులతో మద్యం షాపుల సమయపాలనపై మద్య నియంత్రణపై వెనకడుగు వేయబోమని స్పష్టం చేశారు. మీ వ్యాపారాల కోసం ప్రజల ఆరోగ్యాలు పాడుచేయొద్దని, ఉదయం నుండి మద్యం తాగే విధానానికి స్వస్తి పలికేలా మద్యం వ్యాపారులు తమ మైండ్ సెట్ మార్చుకోవాలని హితవు పలికారు. మునుగోడు నియోజకవర్గంలో మద్యం షాపుల విషయంలో తాను తీసుకున్న నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండదన్నారు.మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే వైన్ షాపులు తెరుచుకోవాలని 6 గంటల తర్వాతే పర్మిట్ రూముల్లో అనుమతి ఉండాలని అన్నారు. అవసరమైతే నియోజకవర్గంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను ఇంకా పెంచుతామని, ఉదయమంతా పనిచేసుకొని సాయంత్రం పూట మాత్రమే తాగేలా మార్పు తీసుకొస్తున్నామన్నారు. మద్యం విషయంలో తాము తీసుకొస్తున్న ఈ మార్పుకు ఇతర నియోజకవర్గాల నుండి మంచి నిర్ణయం అవలంబిస్తున్నారని ఫోన్లు వస్తున్నాయని తెలిపారు. మద్యం విచ్చలవిడిగా లభ్యం అవ్వడం వల్ల పనులు మానేసుకొని అదేపనిగా తాగుతూ చనిపోతున్న వాళ్ళ సంఖ్య పెరుగుతుందని, యువత మద్యానికి బానిసై పెడదొవ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.యువత ఆలోచనలు మద్యం వైపు నుండి తమ వ్యక్తిగత అభివృద్ధి వైపు మళ్లిస్తూ గ్రామాలలో ఆరోగ్యకరమైన వాతావరణ నెలకొల్పడానికే ఈ ప్రయత్నం అన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, మాజీ ముఖ్యమంత్రి మరియు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి గుర్రంపోడ్ మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్థానిక నాయకులు,అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక టీడీపీ నాయకులు పాల్గొని, ఎన్టీఆర్ తెలుగు జాతికి చేసిన సేవలను మరియు ఆయన రాజకీయ ప్రస్థానాన్ని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు షేక్ జమీల్,కట్ట యాదయ్య, ఎల్లేష్, షేక్ షాబుద్దీన్, వాసుదేవ, కట్ట యాదయ్య అభిమానులు శంకర్ గౌడ్,పోలె రామచంద్రం,రేపాక పుల్లయ్య, షేక్ ఖాసిం పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి



**రామన్నపేట, మేజర్ న్యూస్:** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు , పేదల పెన్నిధి , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లారామన్నపేట పట్టణంలో కేంద్రంలో ఘనంగా వర్ధంతి వేడుకలునిర్వహించారు అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా రామన్న పేట పట్టణంలోనీఏరియా ఆసుపత్రి లో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా టిడిపి రామన్నపేట మండల నాయకులు ఎం ఫజల్ బత్తుల సత్తయ్య మాట్లాడాతు ఎన్టీఆర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదలకు స్వేచ్ఛ స్వతంత్యాలు లభించాయన్నారు ఎస్సీ , ఎస్టీ , బీసీ ,మైనార్టీ వెనుకబడిన వర్గాలు ఆయనకి రాజకీయాలలో అవకాశాలు కల్పించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించినతొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడం ఒక చరిత్ర అయితే , తన పాలన దక్షతతో అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించి పేదల దేవుడుగా ఎన్టీఆర్ కీర్తించబడ్డాడన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం , మండల వ్యవస్థ ఏర్పాటు చేయడం , ఆడపిల్లకు ఆస్తిలో సమాన హక్కు చట్టాన్ని తీసుకురావడం లాంటి పథకాలు నేటికీ కొనసాగుతూ ఉన్నాయంటే అదే ఎన్టీఆర్ గొప్పతనం అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని , తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎం ప్రజల్, బత్తుల సత్తయ్య, పోచబోయిన మల్లేశం, ఉప్పల ప్రభాకర్, ఉప్పల సత్యనారాయణ ,గంజి వీరయ్య, కట్ట మహేందర్ ,ఎండి సువియాన్ ,లింగస్వామి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ప్రజా సమస్యలపై యువ సర్పంచ్ దృష్టి



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో యువ సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్, ప్రజా సమస్యలపై వార్డులలో పరిశీలన చేస్తూ గ్రామంలోని గ్రామ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ తక్షణ పరిష్కారం చేపడుతున్నారు ఈ సందర్భంగా గ్రామంలోని పదో వార్డులో ప్రమాదకరంగా ఉన్నటువంటి పాత గోడలు, బజార్లు డోజర్ తో క్లీన్ చేయించడం జరిగింది, వీరి వెంట పాల్గొన్నవారు ఉప సర్పంచ్ బైకాని ఉమామహేష్ యాదవ్, పంచాయతీ సెక్రెటరీ అయ్యప్ప రెడ్డి వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి తారక రామునికి ఘన నివాళి



**మునగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఆదివారం నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు భారీ చిత్రపటాని ఏర్పాటు చేసి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా స్వర్గీయ యన్టీఆర్ చేసినసేవలను కొనియాడారు, తెలుగు ప్రజలకు చేసిన సేవను బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రవేశపెట్టిన పథకాలు,కిలో బియ్యం రెండు రూపాయలకు సామాజిక భద్రతా పింఛన్లు,పక్కా ఇళ్ళ నిర్మాణం,రైతులకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్థిలో హక్కు,త్రాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన మహనీయుడు అని అన్నారు. తెలుగుదేశం పార్టీ పుట్టిన తెలంగాణలో పార్టీ జెండాను రెపరెపలాడే విధంగా కృషి చేస్తామని ప్రమాణం చేశారు. కార్యక్ర మంలో మండల నాయకులు నాదెళ్ల గోపాలరావు, గోలి పూర్ణ శంకర్, బరాకత్ గూడెం గ్రామ సర్పంచ్ చల్లా గురవయ్య, గాడిపర్తి మోహన్ రావు,చలసాని మాధవరావు,జంగిలి గోపి, వేట అశోక్ మామిడి గురునాథం ,షేక్ సైదా, కాజెల్లి ,శ్రీను ,సైదులు, కుమార్ ,రంజిత్, అశోక్ రెడ్డి , శ్రీరాములు, గురవయ్య, యన్టీఆర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు జెర్సీలు అందజేత



**మునుగోడు,మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌లో యువ క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఆదివారం పట్టణ కేంద్రానికి చెందిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి సూపర్ మార్కెట్ ప్రొప్రైటర్ కొంపెల్లి నరేష్ మునుగోడు విఐపి జట్టు క్రీడాకారులకు జెర్సీలను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రతిభావంతమైన యువకులకు ప్రోత్సాహం ఎంతో అవసరమని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కూడా క్రీడలు, యువజన కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లవేళలా అందిస్తానని భరోసా ఇచ్చారు..ఈ కార్యక్రమంలో పెరుమండ్ల ప్రణయ్ కుమార్, జెల్లా నరేష్, పందుల రంజిత్ కుమార్, సార్బీసం శ్రీశైలం, పాలకూరి సాయి, జట్టు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వందేళ్ల బహిరంగ సభకు తరలివెళ్లిన సిపిఐ కార్యకర్తలు



**చింతలపాలెం, మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100వ వార్షికోత్సవాల సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న అఖిల భారత స్థాయి బహిరంగ సభకు చింతలపాలెం మండలం నుంచి సిపిఐ పార్టీ కార్యకర్తలు భారీగా బయలుదేరారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఉస్తేలా నారాయణరెడ్డి, సిపిఐ చింతలపాలెం మండల కార్యదర్శి చింత్రియాలా రవి పాల్గొని మాట్లాడుతూ, కార్మికులు,రైతులు, పేదల హక్కుల పరిరక్షణకు సిపిఐ పార్టీ నిరంతరం పోరాటం చేస్తోందని, ఖమ్మం బహిరంగ సభ సిపిఐ శతాబ్ది ఉద్యమాలకు మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు



**మునుగోడు,మేజర్ న్యూస్:** తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానటుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టీడీపీ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు వీరమల్ల అశోక్ ఎన్టీఆర్ చిత్రపటానికి, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీ రంగంలోనే కాదు, రాజకీయ రంగంలో కూడా చరిత్ర సృష్టించారని తెలిపారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప నాయకుడిగా, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన మహానుభావుడిగా ఎన్టీఆర్ సేవలను గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా పేదల సంక్షేమానికి ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ప్రజల మనసుల్లో నిలిచిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏం.స్వామి, పి.శంకర్,డి. సైదులు,ఏం. అలెగ్జాండర్, ఐ.ఆరోగ్యం, పి.బిక్షం, డి.సురేష్, ఎన్.సాంబశివరావు, ఎన్. అడవయ్య,బి. సత్తయ్య, పి.నరసింహ, జి. ఉషయ్య తది తరులు పాల్గొన్నారు.